క్లుప్తంగా

సూపర్‌సిక్స్ అమలు ఎక్కడ బాబూ?



పోస్టర్లను విడుదల చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం: ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలం పి.అంకంపాలెంలో బాబు షూరిటీ–మోసం గ్యారంటీపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ప్రచార సమయంలో చంద్రబాబు పవన్ కళ్యాణ్ తమను గెలిపిస్తే సూపర్‌సిక్స్ పథకాల ద్వారా ఇంటింటికీ లబ్ధి చేకూరుస్తామని ప్రచారాన్ని ఊదరగొట్టారని అన్నారు. అయితే ఏడాది పాలనలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. అనంతరం బాబు షూరిటీ–మోసం గ్యారంటీ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో బుట్టాయగూడెం, జీలుగుమిల్లి మండల కన్వీనర్లు అల్లూరి రత్నాజీరావు, చందా ప్రసాద్, పార్టీ జిల్లా కార్యదర్శి బోదా శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ అధ్యక్షులు బూరుగు ప్రేమ్‌కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ సమస్యలపై 10న సీపీఎం పర్యటన



ఎ.రవి

ఏలూరు (టూటౌన్): ఏజెన్సీ ప్రాంత సమస్యలపై సీపీఎం రాష్ట్ర, జిల్లా నాయకత్వం ఈనెల 10వ తేదీన పర్యటించనున్నట్టు సీపీఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి తెలిపారు. మంగళవారం స్థానిక పవరుపేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 10న గురువారం ఏజెన్సీ ప్రాంతంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నాయకత్వంలో రాష్ట్ర, జిల్లా నాయకుల పర్యటిస్తారని తెలిపారు. ఉదయం 10 గంటలకు జీలుగుమిల్లి మండల కేంద్రం నుంచి ప్రారంభమయ్యే ఈ పర్యటన అక్కడి ఎల్‌టీఆర్, 1/70 చట్టం భూముల పరిశీలనతో పాటు 11 గంటలకు అంకంపాలెం చేరుకొని ఆర్‌అండ్‌ఆర్ మిగుల భూముల పరిశీలన చేస్తారని వివరించారు. అనంతరం బుట్టాయిగూడెం, రెడ్డి గణపవరం ప్రాంతాల్లోని ఆర్‌అండ్‌ఆర్ భూముల అమ్మకాల ప్రతిపాదిత భూముల పరిశీలన, ఇనుమూరు గ్రామంలో ఎల్‌టీఆర్, 1/70 భూముల పరిశీలన ఉంటుందన్నారు. మధ్యాహ్నం రెండు గంటలకు అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవనాల పరిశీలిస్తారని తెలిపారు. మధ్యాహ్నం 3.30 గంటలకు పోలవరం ప్రాజెక్టుని పరిశీలిస్తారని చెప్పారు. అనంతరం అక్కడి నుంచి దేవీపట్నం రాష్ట్ర బృందం చేరుకుంటుందన్నారు. ఈ పర్యటనలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు అందరూ పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జంగారెడ్డిగూడెం: ఈ నెల 9వ తేదీ జంగారెడ్డిగూడెం మెట్ట మీద సబ్‌స్టేషన్ పరిధిలో టౌన్ ఫీడర్ లైన్ మీద చెట్ల కొమ్మల తొలగింపు, ఏబీ స్విచ్‌ల మరమ్మతుల నిమిత్తం ఉదయం ఎనిమిది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కాలేజీ రోడ్డు, సాలిపేట, జేపీ సెంటర్, ఉప్పలమెట్ట, కొడాలివారి వీధి, శ్రీనివాసపురం రోడ్డు, సుబ్బంపేట ఏరియాలో గల అన్ని రకాల సర్వీసులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఈఈ అహ్మద్‌ఖాన్ తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని కోరారు.

బెల్ట్ షాపులపై దాడి

టినరసాపురం: మండలంలోని కృష్ణాపురం, రాజుపోతేపల్లి గ్రామాల్లో నిర్వహించిన దాడుల్లో ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు చింతలపూడి ఎక్సైజ్ సీఐ పి.అశోక్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని కృష్ణాపురంలో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 200 లీటర్ల బెల్లపు ఊటను గుర్తించి ధ్వంసం చేశామన్నారు. ఈ దాడిలో ధరావతు రమేష్‌పై పరారీ కేసు నమోదు చేశామన్నారు. అదే విధంగా ఇంటి వద్ద బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న రాజుపోతేపల్లి గ్రామానికి చెందిన మండపాటి రాజారావు అను వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుంచి 10 మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ ఎస్.ఐ. జె.జగ్గారావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏలూరు ఇన్‌స్పెక్టర్ బోగేశ్వరరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ టాస్క్ ఫోర్స్ ఏలూరు ఎస్.ఐ. మొహమ్మద్ ఆరిఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి ఒక భక్తుడు మంగళవారం రూ.1,10,000 లను విరాళంగా అందజేశారు. భీమవరానికి చెందిన సీహెచ్ నాగ శివశంకర్ ముందుగా కుటుంబ సభ్యులతో కలిసి స్వామి, అమ్మవార్లను దర్శించారు.

ప్రజల గుండెల్లో చిరస్థాయిగా మహానేత

- వాడవాడలా వైఎస్సార్ జయంతి
- ఘన నివాళులర్పించిన నాయకులు



పోలవరం రూరల్: వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ



లింగపాలెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కంభం విజయరాజు తదితరులు

చింతలపూడి: ప్రజల గుండెల్లో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కొలువై ఉన్నారని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంభం విజయరాజు అన్నారు. మంగళవారం పట్టణ వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షురాలు జగ్గవరపు జానకిరెడ్డి, మైత్రీ డెవలపర్స్ అధినేత బీవీఎస్ రెడ్డి, ఎంపీపీ డాక్టర్ బి.రాంబాబు నాయక్, జెడ్పీటీసీ ఎం.నీరజా సుధాకర్, పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తల్లాబత్తుల శ్రీనివాసరావు, ఎస్.రమేష్‌రెడ్డి, టి.భూపతి, గోలి శరత్‌రెడ్డి, కె.దినేష్‌రెడ్డి, ఎస్.కాంతారావు, ఎం.ఇమ్మానియేలు, రామరాజు నాయక్, ఎస్.దుర్గారావు, కాటూరి ఏలియ, ప్రకాష్, సొంటి ఖన్నా, కోటిరెడ్డి, నాగలక్ష్మి, విద్యాసాగర్, తాళ్లూరి రామకృష్ణారెడ్డి, సత్యనారాయణరెడ్డి లక్ష్మీ ప్రసన్న, గోవర్ధనరెడ్డి అలవాల ఖాదర్‌బాబురెడ్డి గిరి భోగారావు, చుండూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

వైఎస్సార్ పథకాలు దేశానికే ఆదర్శం

లింగపాలెం: వ్యవసాయాన్ని పండుగ చేసి, ఉచిత విద్యుత్, బంజరు నేలను సస్యశ్యామలం చేసే జలయజ్ఞం, పేదలను విద్యావంతులను చేసే ఫీజు రీయింబర్స్‌మెంట్, వంటి పథకాలను అందించిన ఘనత మహానేతదని చింతలపూడి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి కంభం విజయరాజు అన్నారు. మంగళవారం వైఎస్సార్ జయంతి వేడుకలను మండలంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అన్నపనేని శాంతారావు, రాష్ట్ర సీనియర్ నాయకులు భీమిరెడ్డి వెంకట సూరారెడ్డి, బీవీఎస్‌రెడ్డి భీమిరెడ్డి వెంకట సూరారెడ్డి, ఎంపీపీ ముసునూరి వెంకటలక్ష్మి, మండల వైఎస్ ఎంపీపీ మట్టా సురేష్, తగరం హేమలత, ఇనుగంటి రాజేష్, పి.ప్రసాద్, డి.రవీంద్ర, వైసీపీ సీనియర్ నాయకులు దయ్యాల నవీన్ బాబు, మందలపు సాయిబాబు, ముసునూరి వెంకటేశ్వరరావు, ఉప్పలపాటి వరప్రసాద్, రావి కొండయ్య, మోరంపూడి జగన్, మేకల రాజు, ఏపూరి వెంకట్రావు, కటికినేని రఘు, ఎం.హేమ ప్రభాకర్‌రెడ్డి, బి.ప్రభాకర్‌రెడ్డి, భూపతి పుల్లయ్య, సీహెచ్ ప్రసాద్, గుండిమేడ శ్రీను, ఎం.సుమన్, పెద్దెత్తున కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల ఆద్యుడు వైఎస్సార్

కొయ్యలగూడెం: మహానేత, మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డికి భారతరత్న పురస్కారం ప్రకటించాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తుమ్మలపల్లి గంగారాజు పేర్కొన్నారు. శీమకుర్తి సత్యనారాయణ, బిరుదు గట్ల ప్రేమ్ కుమార్, బొమ్మ రామకృష్ణ, జి.మూర్తిరాజు, తాడిగడప రామకృష్ణ, గంటా రాంబాబు, కిషోర్, ఎంపీపీ గంజిమాల రామారావు, నూకల రాము, రాఘవరాజు, విగ్గిన రామకృష్ణ, బాబురావు, కిషోర్, సీతంపేటలో తోట జయబాబు, మధ్యాహ్నపు ఏసు మహానేత విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మహానేత జయంతి అన్న సమారాధన.

మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని గంగవరంలో మంగళవారం రాత్రి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.. జిల్లా అధికార ప్రతినిధి దాసరి విష్ణు సర్పంచ్, ఏలేటి చిన్న తుక్కయ్య, కొడారీ ప్రభాకర్, కొడారి చిన్న, బాలయేసు, కొడారి శ్రీను పాల్గొన్నారు.

ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర

కామవరపుకోట: సుపరిపాలన అందించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని చింతలపూడి నియోజకవర్గం కన్వీనర్ కంభం విజయరాజు అన్నారు. మంగళవారం మండలంలో మహానేత, మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రాయంకుల సత్యనారాయణ, టౌన్ కన్వీనర్ నానాది సాగర్, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ రామకృష్ణ, దేవరపల్లి రామ్మోహన్‌రావు, గుర్రాల రవికుమార్, సాయిల స్వాతి, వెర్రి శ్రీను, తమ్మిశెట్టి సుబ్రమణ్యం, మేడంకి చిన్న, మెరుగు బాబురావు, చింతనబోయిన సుబ్రమణ్యం, ఎస్‌కే కరిముల్లా, వాసే ఆనంద్, గుమ్మడి శీను, దేవరాజు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ రూపకర్త వైఎస్సార్

పేద ప్రజలకు ఉచిత వైద్యం అందించేందుకు ఆరోగ్యశ్రీ రూపొందించిన ఏకైక వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. ఆడమిల్లి గ్రామంలో ఇటీవల పాడుడోలు సురేష్ మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులకు వేముల సాయి ఆర్థిక సాయంగా రూ.10 వేల నగదును జెడ్పీటీసీ రమేష్ అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మిడతా రమేష్ బాబు, సాయన్న కనకరాజు, మేడూరు రంగబాబు, బొల్లి వెంకట సత్యనారాయణ, మేడంకి పద్మ, బండారు ప్రసాద్, ఆకుల అప్పారావు, అన్నపనేని రాజశేఖర్, ఆరుమల ధర్మారావు, చిలుకూరు శీను, మద్దిపాటి భీమేశ్వరరావు, వేముల శివాజీ, కార్డు ఏసు, మద్దిపాటి కృష్ణ ప్రసాద్, రామకృష్ణ, రుద్రపాక నాగమల్లేశ్వరరావు, అల్లమెల్లి బాబి పాల్గొన్నారు.

వైఎస్సార్ జయంతి

పోలవరం రూరల్: మహానేత వైఎస్సార్ జయంతి వేడుకలను పోలవరం మండలంలో ఘనంగా నిర్వహించారు. పోలవరం, గూటాల, ఎల్‌ఎన్‌డీపేట, కొత్తపట్టిసీమ, చేగొండిపల్లి వింజరం గ్రామాల్లో మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, ఎంపీపీ సుంకర వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మైగాపుల దుర్గాప్రసాద్, వలవల బాలాజీ, వింజరం సర్పంచ్ కొక్కెర వెంకటలక్ష్మి, ఎంపీటీసీ కుంజం చిట్టెమ్మ, ఎంపీటీసీ దెగపాటి హరిరామకృష్ణ, జెడ్పీటీసీ కలుం హేమకుమారి, నాయకులు జల్లేపల్లి శివరామకృష్ణ, సుంకర అంజిబాబు, పి.శ్రీను, పాడుం శ్యామ్, తెలగంశెట్టి సూర్యచంద్రం, కోరసిక శ్రీను, అక్కాబత్తుల రాజు, పాదం రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైఎస్సార్ జయంతి

జంగారెడ్డిగూడెం: గంగానమ్మ గుడి సెంటర్‌లోని డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహం వద్ద పట్టణ అధ్యక్షుడు కర్పూరం గవరయ్య గుప్త, మండల అధ్యక్షుడు ఓరిగంటి నాగేంద్ర ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీ కో–ఆర్డినేటర్ బీవీ ఆర్‌చౌదరి, నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ముప్పిడి అంజి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గురజాల పార్థసారథి, వైసీపీ నాయకులు మండవల్లి సోంబాబు, మేడవరపు విద్యాసాగర్, జిల్లా కార్యదర్శులు ముప్పిడి శ్రీను, ఏవీ రమణమూర్తి, జిల్లా బూత్ కమిటీ కన్వీనర్ చింత అనిల్‌కుమార్, చింతలపూడి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అక్బర్, చలమాల శ్రీను, పీపీఎస్ చంద్రరావు, చిటికెల అచ్యుతరామయ్య, వామిశెట్టి హరిబాబు, జెట్టి ఆదిత్య, బత్తిన చిన్న, కాసర బన్నీరెడ్డి, చిప్పాడ వెంకన్న, కంచర్ల విష్ణు, పంది రాజ, నేత్రు గణేష్, షేక్ జిలాని, షేక్ అమీర్, మహ్మద్ హాఫీజ్, గంజి వినోద్, కోట వెంకటేశ్వరరావు, కుర్రు రవి, పళ్ల గంగాధర్, కనిగ్ల ప్రసాద్, నులకాని సూర్యచంద్రం, పాపారావు, నాగిరెడ్డి, కఠారి నారాయణ, మల్నీడి బాబి, కనపర్తి రాజేష్, కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

మహానేతకు నివాళి

టి.నరసాపురం: మహానేత, మాజీ సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జన్మదిన వేడుకలను మండలంలో మంగళవారం వాడవాడలా నిర్వహించారు. కార్యక్రమంలో దేవరపల్లి ముత్తయ్య, సర్పంచ్ సునంద, ఎంపీటీసీ వెంకట్రావు, కటకం మల్లికార్జునరావు, నల్లూరి శ్రీనివాస్, మల్లయ్య, వాసిరెడ్డి మధు, పల్లా రమేష్, రాజబోయిన రమేష్, కొనకళ్ల సర్వేశ్వరరావు, బత్తుల రమేష్, జి.పాండురంగ, వేణు, శరబల రాజు, భూక్యా భిగినాధం పాల్గొన్నారు.

రోగులకు పళ్లు పంపిణీ

కుక్కునూరు: మండలంలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా ప్రభుత్వ పీహెచ్‌సీలో రోగులకు బ్రెడ్, పళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తాండ్ర రాజేష్, రాయి సత్యనారాయణ, రావు వినోద్, కుచ్చర్లపాటి కృష్ణంరాజు, చిన్న నరసింహరాజు, కోతారు చలపతి, మల్లెల చంటినాయుడు, పగిళ్ల అల్లేష్, చిలకా భానుప్రసాద్, పగిళ్ల అనిల్, మన్యం కోటేశ్వరరావు, పెద్దిపల్లి రామయ్య, వీరమళ్ల ప్రవీణ్, గోలి అర్జున్, వినపాల ప్రభాకర్ పాల్గొన్నారు.

మన్యంలో మహానేతకు ఘన నివాళి



దర్భగూడెంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న పార్టీ నాయకులు

బుట్టాయగూడెం: ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాల్లో మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా గిరిజన గ్రామాల్లో ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూల మాలలు వేసి మంగళవారం ఘన నివాళులర్పించారు. బుట్టాయగూడెంలో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పాల్గొని సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పాలు, పండ్లు, రొట్టెలు, పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, పార్టీ సీనియర్ నాయకులు ఆరేటి సత్యనారాయణ, సయ్యద్ బాజీ, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, నాయకులు తాళ్లూరి ప్రసాద్, షణ్ముఖ సాయి, సర్పంచ్‌లు తెల్లం వెంకాయమ్మ, మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా ఎస్‌ఆర్‌పాలెంలో సయ్యద్ బాజీ ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాడియం లక్ష్మి, నాయకులు పాడియం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. జీలుగుమిల్లి మండలంలో జరిగిన జయంతి కార్యక్రమాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు చందా ప్రసాద్, సోమగాని శ్రీను, బోదా శ్రీనివాసరెడ్డి, ప్రేమ్‌కుమార్, కొల్లూరి రాంబాబు ఉషారాణి, ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవ రెడ్డి, ఎంపీటీసీలు కంచర్ల సుధారాణి, సున్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనకు చిరునామా వైఎస్సార్



ద్వారకాతిరుమలలో కేక్ కట్ చేస్తున్న మాజీ హోం మంత్రి వనిత

ద్వారకాతిరుమల: సుపరిపాలనకు చిరునామా డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని రాష్ట్ర మాజీ హోం మంత్రి, వైఎస్సార్ సీపీ క్రమశిక్షణా కమిటీ సభ్యురాలు, పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్‌చార్జి తానేటి వనిత అన్నారు. మండలంలోని ద్వారకాతిరుమల, కొమ్మర, తిమ్మాపురం గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నేతలతో కలసి ఆయా గ్రామాల్లోని వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు ప్రతాపనేని వాసు, దాకారపు బంగారమ్మ, పాకలపాటి త్యాగ భీమేశ్వరరావు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, బొండాడ వెంకన్నబాబు, అచ్యుత ఏసుబాబు, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, ఉక్కుర్తి వెంకట్రావు, చిలుకూరి చంద్రం, దూలపల్లి ప్రసాద్, చిలుకూరి నాగ, పానమాల ఉమామహేశ్వరరావు, బొండాడ సాత్యకిరావు, పెద్ద పానకాలు, నాగాచారి, పోల్కంపల్లి అనీల్, చెలికాని ప్రవీణ్, తాండ్ర రమేష్, యాచమనేని నాగేశ్వరరావు, బసివిరెడ్డి వెంకట్రామయ్య, దాసరి రాంబాబు, బాలం వెంకటేశ్వరరావు, గోపా నాగేశ్వరరావు, బిరుదుగడ్డ కల్యాణ్, భోగరాజు సాయికృష్ణ, గంటా శ్రీను, బోళ్ల శ్రీను, నల్లంటి రామారావు, తాండ్ర ఫణికుమార్, మానుకొండ మణి భీమయ్య, మానుకొండ కన్నయ్య, కేవీఆర్, మానుకొండ సుబ్బారావు, గుర్రాల లక్ష్మణ్, బజారియ్య, ఏసురత్నం పాల్గొన్నారు.



చింతలపూడి: యర్రంపల్లి గ్రామంలో జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షురాలు జానకిరెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డికి నివాళులర్పిస్తున్న నేతలు



కామవరపుకోట: ఆడమిల్లిలో మృతుడు సురేష్ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న జెడ్పీటీసీ రమేష్, వైఎస్సార్‌పీ నాయకులు



జంగారెడ్డిగూడెం: గంగానమ్మ గుడిసెంటర్‌లో కేక్‌ను కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కుక్కునూరు: పీహెచ్‌సీలో రోగులకు పండ్లు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



టి.నరసాపురం: వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్‌ను కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



కొయ్యలగూడెం: మహానేత విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

జంగారెడ్డిగూడెం: సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ప్రజా సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో కార్మిక ప్రజాసంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు పసల సూర్యారావు, కేవీ రమణ, కూనపాము విగ్నేష్ మాట్లాడుతూ సార్వత్రిక సమ్మె సందర్భంగా జంగారెడ్డిగూడెంలో ఉదయం 10 గంటలకు పాత పంచాయతీ ఆఫీసు వద్ద నుంచి ప్రదర్శన ప్రారంభమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ నాయకులు వెంకటరమణ రాజు, కుంచె వసంతరావు, సుంకర రాధాకృష్ణ, దొండపాటి ఆశీర్వాదం, మొల్లేటి శ్రీనివాస్, కె.రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధతతో కూడిన విద్యే లక్ష్యం



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్

జంగారెడ్డిగూడెం: నిబద్ధతతో కూడిన విద్యను అందిస్తూ ఉన్నత శ్రేణిలో ముందుకు దూసుకుపోతున్నట్లు శ్రీరామచంద్ర విద్యా సంస్థల చైర్మన్ బీవీ కృష్ణారావు అన్నారు. శ్రీ రామచంద్ర విద్యాసంస్థలను స్థాపించి 21 సంవత్సరాలు పూర్తి చేసుకుని 22వ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా విద్యాసంస్థల ప్రగతిని వివరిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత విద్యాసంవత్సరంలో సమిష్టి కృషితో అద్భుత విజయాలను సాధించాం. స్కూల్, ఇంటర్, డిగ్రీ కాలేజీల ఫలితాల్లో మునుపెన్నడూ లేని విధంగా విద్యార్థులు ర్యాంకులు సాధించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ వీవీఎస్ జగదీష్‌కుమార్, సీఏవో టి.సురేష్, అకడమిక్ ఇన్‌ఛార్జ్ ఎం.ఉమ, ఏవో ఎం.మౌనిక, ఇన్‌ఛార్జ్‌లు ఎం.రాధిక, టి.హిమబిందు, ఎ.బోస్, ఎం.సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

నిషేధిత వస్తువులు అమ్మితే కఠిన చర్యలు



జంగారెడ్డిగూడెం: కిరాణా షాపులో తనిఖీలు నిర్వహిస్తున్న డీఎస్పీ, సీఐలు

జంగారెడ్డిగూడెం: ప్రజా ప్రదేశాల్లో నిషేధ వస్తువులను క్రయ విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ యు.రవి చంద్ర హెచ్చరించారు. జంగారెడ్డిగూడెం పట్టణంలో సీఐ సుభాష్, ఎస్సై షేక్ జబీర్, సిబ్బందితో కలిసి ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. పట్టణంలోని ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కళాశాలలు, ఆసుపత్రి పరిసర ప్రాంతాల్లోని పాన్ షాపులు, కిరాణా దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో పెద్ద మొత్తంలో నిషేదిత గుట్కా ప్యాకెట్లు, సిగరెట్లు, పేకలు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. ఈ తనిఖీలలో జంగారెడ్డిగూడెం డీఎస్పీ రవిచంద్ర వెంట సీఐ వెంకట సుభాష్, ఎస్సై జబీర్, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణ, సిబ్బంది పాల్గొన్నారు.

చింతలపూడిలో..

చింతలపూడి: నిషేధిత ప్రాంతాలలో సిగరెట్లు పాన్ పరాగ్, గుట్కా, వంటి వాటి అమ్మకాలు కొనసాగించడం చట్టరీత్యా నేరమని చింతలపూడి సీఐ క్రాంతికుమార్ అన్నారు. చింతలపూడి పట్టణంలోని పాత బస్టాండ్, ఫైర్ స్టేషన్ సెంటర్ సమీపంలోని పలు సిగరెట్ల దుకాణాలపై మంగళవారం పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.

గుట్కాలు విక్రయిస్తే చర్యలు

పోలవరం రూరల్: గుట్కాలు విక్రయిస్తే చర్యలు తపపవని పోలవరం సీఐ బాల సురేష్ హెచ్చరించారు. మంగళవారం పోలవరం మెయిన్ బజారులో ఉన్న షాపులను ఆయన తనిఖీ నిర్వహించారు. సీఐ సురేష్ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల జోలికి పోవద్దన్నారు.